మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# సిఐటియుతోనే కార్మికులకు రక్షణ

**పటాన్‌చెరు,ఆగస్టు 29,ప్రభాతవార్త:**

సీఐటియూతోనే కార్మికులకు రక్షణ ఉంటుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లిఖార్జున్ అన్నారు. మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలోగల శివరంజని జనరల్‌బాడి సమావేశంలో యూనియన్ అధ్యక్షులు సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లిఖార్జున్ మాట్లాడుతూ కార్మికుల రక్షణ సిఐటియు ద్వారానే సాధ్యమవుతుందన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయడం ఒక సిఐటియు కె సాధ్యమన్నారు. సెప్టెంబర్ 11న తోషిబా పరిశ్రమలో ఎన్నికల్లో చుక్క గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్మికుల పక్షాన నిలబడుతూ అనేక పరిశ్రమలలో చారితాత్మకమైన వేతన ఒప్పందంలు సిఐటియుకె సాధ్యమవుతున్నాయని అన్నారు. సిఐటియు ఉంటేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె రాజయ్య, పి పాండురంగారెడ్డి, యూనియన్ సెక్రటరీ అనంతరావు, సినర్జీ నాయకులు శాంతారావు, శ్రీనివాసరెడ్డి, తిరుపతి, శ్రీధర్, శ్రీనివాస్, బంగారురాజు, లోకేష్, వెంకటేశ్వరరావు, యుగేందర్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# సెంట్రల్ జైలును సందర్శించిన న్యాయమూర్తి రమేష్

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి భవానిచంద్ర సూచనల మేరకు గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి రమేష్ కందిలోని సెంట్రల్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రమేష్ మాట్లాడుతూ సెంట్రల్ జైలులో ఉన్న బెరాక్స్, గదులు, వంట గది, బాత్ రూం, జైలు పరిసరాలు కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఖైదీలతో న్యాయమూర్తి మాట్లాడారు. ఖైదీలకు అవసరమైనవి అందుబాటులోఉండేలా చూడాలని జైలు సూపరింటెండెంట్‌కు సూచించారు.





వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు

## కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూస్తాం : జిల్లా అదనపు కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 29 ప్రభాతవార్త:** కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన ప్రక్రియను నూరు శాతం పూర్తి చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గురూరం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు మెర్జింగ్, ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అభ్యంతరాలు, ఫిర్యాదులు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీవోసీ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో 20 మండలాల పరిధిలో 493 గ్రామ పంచాయితీ పరిధిలో 4232 వార్డులు ఉన్నట్లు తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉందని, అందువల్ల గ్రామ పంచాయితీ వార్డుల వారిగా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా ఓటరు జాబితా మెర్జింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. టీఈ పోల్ సాఫ్ట్‌వేర్ నందు ఓటరు జాబితా మెర్జింగ్ జరుగుతుందని, జిల్లాలో ఇప్పటి వరకు 50 శాతం వరకు ఓటరు జాబితా మెర్జింగ్ పూర్తి చేశామని, మిగిలిని 50 శాతం రానున్న రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నామని, ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుండి 13వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. 9వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లాలో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సెప్టెంబర్ 21వ తేదీన వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య, ఈపీవో యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించాలి

### సిద్దిపేట సిపి అనురాధ



మిరుదొడ్డి పోలీసుస్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న సీపీ అనురాధ

**మిరుదొడ్డి, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేసి సమూలంగా నిర్మూలించాలని సిద్దిపేట సీపీ డా॥అనురాధ పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మిరుదొడ్డి పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. పోలీసు స్టేషన్ చుట్టూ పరిసరా ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ ఏరియాను మాల్ రూంలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీపీ డా॥అనురాధ మాట్లాడుతూ విపిఓ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు, సిబ్బంది నిజాయితీగా విధులు నిర్వహించాలని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బెల్టుషాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలన్నారు. మహిళ రక్షణకు పెద్ద పీటా వేయాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆమె వెంట పోలీసు అధికారులు, సిబ్బంది మధు, శ్రీనివాస్, కమలాకర్, పరశురామ్, నరేందర్‌రెడ్డి, శేఖర్, ప్రమోద్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో రచ్చరచ్చ

### ప్రొటోకాల్ పాటించడంలో అధికారుల విఫలమంటూ ఆందోళన

**హత్నూర, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హత్నూరలో గురువారం జరిగిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి రచ్చరచ్చగా మారింది. ప్రోటోకాల్ విషయంలో నిర్వాహకులకు, కాంగ్రెస్, బిజెపి నాయకులకు వాగ్వాదం జరిగింది. కొద్దిసేపు ఎవరేమి మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. చెక్కుల పంపిణీ మొదలైన కొద్దిసేపటికి హత్నూర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వేదిక మీద ఏ అధికారంతో ఉంటారని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాదోపవాదానలు జరిగాయి. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు నాగప్రభుగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు సమావేశం హల్‌లోకి ప్రవేశించి, మెదక్ ఎంపి రఘనందన్‌రావుకు సమాచారం ఇవ్వడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేశారని అధికారులను ప్రశ్నించారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ప్రొటోకాల్ పాటించడంలో అధికారుల నిర్ల్యం స్పష్టంగా ఉందని, సమావేశం రద్దు మరల నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్నవారిని, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, పోలీసులు నచ్చజెప్పి, కార్యక్రమాన్ని పూర్తి చేశారు.



వేదిక వద్ద ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులు

# విద్యారంగానికే అధిక ప్రాధాన్యం

## రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్యారంగానికి అధిక ప్రధాన్యత ఇస్తుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని పోతారం(ఎస్) శుభం గార్డెర్‌లో నియోజకవర్గ స్థాయి విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని విద్యాసంస్థలలో ఉన్న సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యా, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ద పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 11వేల కోట్లు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వార మౌళిక వసతులు మెరుగుపరిచామని గుర్తు చేశారు. ఏళ్ల నుండి తీరని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులే సమ సమాజ నిర్మాణ దాతలని క్రమశిక్షణతో పని చేసి నియోజకవర్గానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అతి త్వరలో 5వేట కోట్ల 30 నియోజకవర్గాలలో మీకృత గురుకుల పాఠశాలలు త్వరలో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కోహెడ మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో 150 కోట్లతో సమీకృత గురుకుల విద్యా సంస్థలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతీ ప్రభుత్వ విద్యాసంస్థకు నీటి సౌకర్యం కల్పిస్తామని, ఏవైనా సమస్యలుంటే తనకు ఎంఈవో, డిఈవోల ద్వారా నివేదికలు పంపిచాలన్నారు. అన్ని గురుకుల పాఠశాలల్లో త్వరలో బెడ్లు సరఫరా చేస్తామన్నారు. అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలలోని పాఠశాలలలో పచ్చదనం, పారిశుభ్రం కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల అభివృద్ధికి 100 శాతం ఎమ్మెల్యే నిధులు ఖర్చు చేస్తామన్నారు. ప్రతీ పాఠశాలను పోలీస్ అధికారులు సందర్శించి విద్యార్థులకు డ్రగ్స్, క్రమశిక్షణపై అవగాహన కల్పించాలన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులను అధ్యాపకులు ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఉపాధ్యాయ దినోత్సవానికి అన్ని పాఠశాలలకు గ్రామ ప్రజలను పిలిపించి ఘనంగా నిర్వహించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఈప్రాంత రైతాంగానికి సాగునీరు అందించేందుకు గౌరవెల్లి ప్రాజెక్టుకు ఇటీవలనే 431 కోట్లు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. అంతకుముందు పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి గిరిజన మహిళలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నృత్యాలు చేసి అందరిని అలరించారు. అనంతరం మాట్లాడుతూ గిరిజన తండాల్లో సౌకర్యాలు లేక విద్యకు దూరం అవుతున్న వారి పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద తీసుకునే ఆలోచన చేస్తుందన్నారు. అనంతరం పట్టణంలోని బాలుర పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం క్రీడలను ప్రారంభించి కాసేపు క్రీడాకారులతో కబడ్డి ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. హుస్నాబాద్ నియోజవకవర్గం నుండి ప్రభుత్వ పాఠశాల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు రూ.50 వేలు, 1లక్ష రూపాయలు బహుమతిగా తన వ్యక్తిగతంగా ప్రోత్సాహకాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తి, ఎసిపి వాసాల సతీష్, తహసీల్దార్ రవిందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, కరీంనగర్ డిఈవో జనార్ధన్‌రావు, హన్మకోండ డిఈవో వాసంతి, అన్ని మండలాల విద్యాశాఖ అధికారులతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి, బంక చందు, బొలిశెట్టి శివయ్య, చిత్తారి రవీందర్, బురుగు కిష్టస్వామి, పున్న సది, రాజు, డాక్టర్ అక్కు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్



విద్యార్థినిలతో మాట్లాడుతున్న బక్కి వెంకటయ్య

## విద్యతోనే యువతకు బంగారు భవిష్యత్తు

### -ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**ములుగు, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** విద్యతోనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, విద్య ఉంటే ఏ రంగంలో అయినా విజయం మన బానిస అవుతుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రమైన ములుగులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఆయనకు పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల భవన సముదాయం మొత్తం కలియతిరిగి విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారికి ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతుల పట్ల ఏవైనా అసౌకర్యాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారమే పాఠశాలను సందర్శించడం జరిగిందని అన్నారు. పాఠశాల కిటికీ డోర్‌లు ధ్వంసం కావడం వల్ల వర్షం కురిసినప్పుడు వర్షం నీరు తరగతి గదిలోకి వస్తున్నాయని, అలాగే ప్రహరీ గోడ సరిగా లేకపోవడంతో ఇబ్బందులు కలుగుతున్నాయని విద్యార్థులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగుభాష దినోత్సవాన్ని తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొడుగు వెంకటరామమూర్తి పంతులు జయంతి పురస్కరించుకొని తెలుగుశాఖ అధ్యక్షులు సిహెచ్.ఉమారాణి తెలుగు భాష ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని వివరించారు. అలాగే విద్యార్థులతో స్పీచ్, పాటలు, డ్యాన్స్ కాంపిటేషన్స్ నిర్వహించారు. జస్ట్ ఏ మినిట్ ప్రోగ్రాంలో భాగంగా ఒక నిమిషం తెలుగు భాష మాట్లాడే పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, ఐక్యూ ఏసి కో-ఆర్డినేటర్ ఎం.లక్ష్మి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.జయరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధరం గురువారెడ్డి

## బిజెపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

### -రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధరం గురువారెడ్డి

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక కోల అభిరాం గార్డెన్‌లో బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ అధ్యక్షతన కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని బిజెపి సంయుక్త మోర్చాలు, మహిళలు, యువకులు, ఎస్సీ, ఎస్టీ, బిసిలను సభ్యత్వ నమోదులో భాగస్వాములను చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధరం గురువారెడ్డి, యెల్లు రాంరెడ్డిలు హాజరై మాట్లాడుతూ జాతీయ వాదాన్ని సిద్ధాంతంగా దేశ రక్షణను లక్ష్యంగా భావించి ముందడుగు వేస్తున్న భారతీయ జనతా పార్టీ తలపెట్టిన 2024 సభ్యత్వ నమోదు మహా యజ్ఞంలో భాగస్వాములు కావాలన్నారు. సెప్టెంబర్ 2 నుండి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని బిజెపిలో చేరడానికి 8800002024 నెంబర్‌కు మిస్‌కాల్ ఇవ్వాలన్నారు. భారతీయ జనతా పార్టీలో యువకులు, మహిళలు పెద్దఎత్తున చేరాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, ఒబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పెంద్యాల శ్రీనివాస్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు నాయిని సందీప్, బిజెపి నాయకులు మద్దూరి నర్సింహా, వడ్డేపల్లి ప్రసాద్, చెప్యాల వెంకట్‌రెడ్డి, మైస విజయ్, కృష్ణాగౌడ్, నాగు ముదిరాజ్, కొన్నె రాజశేఖర్‌రెడ్డి, నీరజ, దువ్వల రాజుయాదవ్, కరుణాకర్, ప్రశాంత్, మెతుకు కరుణాకర్, అఖిల, వినోద, తలారి రాజు, మల్లేష్‌యాదవ్, మంతూరి మమత, పాతూరి మమత, మణెమ్మ, రామకృష్ణ, కొమ్ము అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడికి జీవిత కాలం జైలుశిక్ష

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మైనర్ మూగ బాలికపై అత్యాచారం చేసిన యువకుడికి జీవిత కాల శిక్ష విధిస్తూ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పు చెప్పినట్లు డిఎస్‌పి రామ్‌మోహన్‌రెడ్డి తెలిపారు. డిఎస్‌పి కథనం ప్రకారం... మొగుడంపల్లి మండలం మన్నాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ జాబార్ (19) 2018లో మూగ మైనర్ బాలికపై అత్యాచారం చేశాడన్నారు. ఫోక్సో ప్రత్యేక న్యాయమూర్తి వాదోపవాదాలు విని నేరస్తుడు జాబార్‌కు జీవిత కాల శిక్షతో పాటు 20వేల రూపాయల జరిమానాలు విధిస్తూ తీర్పు వెలెవరించినట్లు డిఎస్‌పి రామ్‌మోహన్‌రెడ్డి వివరించారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గం

## కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుంది : ఎమ్మెల్యే సత్యనారాయణ

**బెజ్జంకి, ఆగస్టు 29,ప్రభాతవార్త :** అధికారం ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకొని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని ఎమ్మెల్యే డా॥ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇటీవల నియమితులైన మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన గురువారం పాల్గొని మాట్లాడారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరిని పార్టీ హక్కున చేర్చుకుంటుందన్నారు. నూతన పాలక వర్గం పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని తెలిపారు. పులికృష్ణ, చిలివేరు శ్రీనివాస్‌రెడ్డిలు పార్టీకి ఎంతగానో సేవ చేశారని వారి సేవలను గుర్తించి నేడు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా మార్కెట్ కమిటీ సెక్రెటరీ పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన పాలకవర్గం రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, శానగొండ శ్రావణ్, చెప్యాల శ్రీనివాస్, మానాల రవి, గూడెల్లి శ్రీకాంత్, బైరీ సంతోష్, అక్కరవేణి పోచయ్య, చిట్టి రాజు, అధికారులు తహశీల్దార్ నశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విషజ్వరాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి

### -సిఎంకు బహిరంగ లేఖ పంపిన మాజీ ఎమ్మెల్యే

**పాపన్నపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విషజ్వరాలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ గురువారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ పంపినట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విషజ్వరాలు (మలేరియా, గెంద్యూ తదితర) పెరగడంతో కుటుంబాలు మంచాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు విషజ్వరాలతో అవస్థలు పడుతుంటో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అదిలాబాద్, మంచిర్యాల, కొత్తగూడెం, ములుగు, ఆసిఫాబాద్, నిర్మల్, భూపాలపల్లి తదితర జిల్లాల్లో పరిస్థితి దయనీయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ గణాంకాల కంటే అధికంగా ప్రజలు విషజ్వరాలతో అవస్థలు పడుతున్నట్లు పేర్కొన్నారు. డెంగ్యూ వ్యాధితో నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లేట్ లెట్స లా లెక్కింపు పరికరాలు లేక చాలా మంది రోగులు ప్రయివేటు ఆసుపత్రులు ఆశ్రయిస్తూ ఆర్థికంఠ ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, ప్రతి తండాలో, హరిజన వాడలో తక్షణమే మొబైల్ టీంలను ఏర్పాటు చేసి వైద్య శిబిరాలను నిర్వహించాలని సూచించామని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ప్లేట్‌లెట్స్ ల లెక్కింపు మిషన్లు ఇతర వైద్య పరికరాలు తక్షణమే అందించాలని శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



సమావేశంలో పాల్గొన్న టి.ఎంప్లాయిస్ ఐక్య కార్యాచరణ సమితి నేతలు

సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని..పాత పెన్షన్ వచ్చేంతవరకు అవిశ్రాంత పోరాటం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పెన్షన్ విధానాన్నిపై నిరసనలు వ్యక్తం చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ ఐక్య కార్యాచరణ సమితి ప్రతి నిధులు పరమేశ్వర్, విక్రమ్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ఎంప్లాయిస్ ఐక్య కార్యాచరణ సమితి సమావేశం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న రాష్ట్ర ఐక్య కార్యాచరణ సమితి పిలుపుమేరకు ప్రొ॥జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా మీదుగా బాబు జగ్జీవన్‌రాం చౌరస్తా నుంచి అమరవీరుల స్థూపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం నివాళులర్పించి నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగుల సమస్యలపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. బైక్ ర్యాలీలలో జిల్లా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

### -యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** రాష్ట్ర వ్యాప్తంగా 8వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్‌చేశారు. గురువారం యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి గజ్వేల్‌లోని ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు తీసుకొస్తామని ఎనిమిదినెలలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలపై దృష్టి పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి విద్యాశాఖను చూస్తున్నా కానీ సమస్యలు పట్టించుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక అనేక మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని చెప్తుండగా ఫీజులు కట్టలేక చాలామంది డ్రాపౌట్ అవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా పెండింగ్‌లోఉన్న బకాయిలను విడుదల చేయాలని అన్నారు. అలాగే స్థానిక ఎడ్యుకేషన్‌హబ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం డిఏఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుడికందుల రవి, చంద్లాపురం మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, డివిజన్‌నాయకులు వేముల ప్రవీణ్, తిమ్మాపురం యాదగిరి, సింగాటం రంజిత్, అరవింద్, కార్తిక్, సందీప్, వంశీ పాల్గొన్నారు.



ఐటిఐ ఎదుట ధర్నా చేస్తున్న యుఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

# ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళిక

## జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 29 ప్రభాతవార్త:**

జిల్లాలో వానాకాలం 2024-25 ధాన్యం కొనుగోలు కోసం ముందస్తు ప్రణాళిక కోసం ధాన్యం కొనుగోలు కమిటీతో సమీక్షాసమావేశం నిర్వహించం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఛాంబర్‌లో జిల్లాలో వానాకాలం 2024-25 ధాన్యం కొనుగోలు కోసం ముందస్తు ప్రణాళికలు ధాన్యం కొనుగోలు కమిటీతో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట ప్రణాళిక నడుమ జిల్లాలో వానాకాలం 2024-25 కొనుగోలు ప్రక్రియను జరిపేందుకు కొనుగోలు కమిటీతో సమావేశం ఏర్పాటుచేశామని చెప్పారు. జిల్లాలో 1,01,966 హెక్టార్లలో వరి ధాన్యం సాగు అయిందని, ఈ వానాకాలం సీజన్‌లో 6,11,795 టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇందులో 2,67,203 టన్నుల సన్న ధాన్యం, 3,44,592 టన్నుల దొడ్డు ధాన్యం వచ్చే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా అంచనా వేశామని చెప్పారు. ఇందులో రైతుల సొంత అవసరాలు, విత్తనాల కోసం, ఇతర ట్రేడర్ల కోసం పోను దాదాపు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉంటుందని, దీనికి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. వచ్చే సీజన్‌కు ఒక కోటి గోనె సంచులు అవసరం అవుతాయని, ఇప్పటికే 50 లక్షల గోఓనె సంచులు అందుబాటులో ఉన్నాయని జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ కమిటీ దృష్టికి తీసుకు వచ్చినట్లు వివరించారు. మిగితా గోనె సంచుల కోసం ఇండెంట్ పెడతామని తెలిపారు. జిల్లాలో 400వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమయ్యే కొనుగోలు కేంద్రాల సామాగ్రిని సమకూర్చాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సమీక్షాసమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్, జిల్లా సహకార అ ధికారి కరుణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేష్‌రెడ్డి, జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు హరికృష్ణ, మార్కెటింగ్ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

## విశ్వశాంతిలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**వర్గల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా గురువారం వర్గల్ మండలం నెంటూర్ గ్రామంలోని విశ్వశాంతి విద్యానికేతన్ పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, క్రీడల వల్ల శరీర ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దేవి దయాకర్, తాజా మాజీ ఉపసర్పంచ్ కొండల్‌గౌడ్, తాజా మాజీ ఎంపిటిసి శ్యామల షాదుల్లాగౌడ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ రాఘవరెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కుంటనోల్ల శివకుమార్, జిల్లా బేస్ బాల్ ప్రధాన కార్యదర్శి మధుయాదవ్, మురహరి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం

**వర్గల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపులే మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం గిడుగు వెంకటరామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు భాష ఔన్నత్యాన్ని గూర్చి చక్కగా మాట్లాడడం, పాటలు, ఉపన్యాసము, పద్యము, కవితలు, ఏకపాత్రాభినయాలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో కవయిత్రి మొల్ల పాల్కురికి సోమన దుర్యోధనుని ఏకపాత్రాభినయాలు ప్రత్యేకంగా నిలిచాయి. తెలుగు భాష ఔన్నత్యాన్ని, గిడుగు రామమూర్తి జయంతి గురించి మరియు అక్షరాలని ఆ పలుకులమ్మ సరస్వతి రూపంగా భావించి అద్భుతంగా తెలుగు అధ్యాపకురాలు పి.స్వాతి చక్కగా గానం చేశారు. కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ గడ్డం భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులకు సాహిత్యం పట్ల అవగాహన కోసం వారిలో భాషాభిరుచిని పెంపొందించడానికి సాహిత్య వర్క్‌షాప్‌లను ప్రారంభిస్తామని తెలియజేశారు. తెలుగు అధ్యాపకురాలు ఏ.మృనాలిని చక్కని పలుకులతో వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిపి ఉమామహేశ్వరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 29,ప్రభాతవార్త:** సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, నాయకులు,కార్యకర్తలు నిజాంపేట మాజీ జడ్పీటీసీ పంజా విజయ్ అన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంజా విజయ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి బిజెపి సభత్వ నమోదు కార్యక్రమాన్ని చెపట్టి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1వ తేదిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సభత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాగి రాములు మండల ప్రధాన కార్యదర్శి దశరథం, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి శంకర్, జిల్లా నాయకులు రాచర్ల అశోక్, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజు, మహిళా మోర్చా అధ్యక్షులు మంజుల, కిసాన్‌మోర్చా అధ్యక్షులు రమేష్, బీజేవైఎం జిల్లా కోశాధికారి మధు, మండల కార్యదర్శి నవీన్ యాదవ్, బీజెవైఎం మండల అధ్యక్షుడు తాటికొండ రవి, మండల ఉపాధ్యక్షులు జంగం శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జులు,మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

### బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి



మాట్లాడుతున్న గోదావరి అంజిరెడ్డి

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి అన్నారు. గురువారం సంగాంరెడ్డిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గోదావరి మాట్లాడుతూ జిల్లాలోని జహీరాబాద్‌కు జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఏర్పాటుకు అంగీకరించడం ఆనందంగా ఉందన్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా స్మార్ట్ సిటీకి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. స్మార్ట్ సిటీకి 10వేల కోట్లకు పైగా పెట్టుబడులు రానున్నాయని, లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రాజెక్టు పూర్తయితే ఆటోమొబైల్, ఎలక్ట్రికల్ వస్తువులు, ఫుడ్ ప్రాసెసింగ్, మిషనరీ, మెటల్స్, నాన్-మోటాలిక్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయన్నారు. 3 వేల ఎకరాల్లో 2500 కోట్లతో స్మార్ట్ సిటీ ఏర్పాటు అవుతుందన్నారు. తెలంగాణ-కర్నాట రాష్ట్రాల సరిహద్దులో ఏర్పాటు అయ్యే ఈ ప్రాజెక్టు ద్వార తెలంగాణతో పాటు కర్నాటకలోనూ ఉపాధి అవకాశాలు పొందుతారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, ప్రధాన కార్యదర్శి అనంతరావు కుల్‌కర్ణి, జిల్లా కార్యదర్శి మందుల నాగాజ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సారెడ్డి, అసెంబ్లి కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతులకు ఇంటింటి సర్వే

**గుమ్మడిదల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మండలంలో కుటుంబ సభ్యుల నిర్ధారణ కాకపోవడం వల్ల రైతుల రుణమాఫీ కాని రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులు నిర్ధారణ సర్వే వ్యవసాయ శాఖ అధికారులు చేపట్టడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆయా తేదీలలో వారి వారి గ్రామాల్లో రైతుల ఇంటిక వచ్చి కుటుంబ సభ్యుల నిర్ధారణకు కావలసిన పత్రాలను సమర్పించాలని, రైతులకు అందుబాటులో ఉండి తమ కుటుంబ షభ్యుల ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు అందుబాటులో ఉంచుకొని సహకరించాలని కోరారు. ఈ నెల 30వ తేదీన నల్లవల్లి, ప్యారానగర్, 31వ తేదీన కొత్తపల్లి, లక్ష్మాపూర్, వచ్చే నెల 2వ తేదీన గుమ్మడిదల, 3వ తేదీన మంబాపూర్, 4వ తేదీన అన్నారం, 5వ తేదీన దోమడుగు, 6వ తేదీన బొంతపల్లి గ్రామాల్లో సర్వే ఉంటుందని తెలిపారు. ఈ కార్యనరకమంలో ఏఈవో సాయికిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మంతాపూర్‌లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

### పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్, ఆగస్టు 29. ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిఫల్ పరిధిలోని 1వ వార్డు హన్మంతాపూర్‌లో గురువారం గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ దేవతలైన కట్టమైసమ్మ, గాలి పోచమ్మ, గండి మైసమ్మ దేవతలకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు ముఖ్య అతితిగా నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.అనంతరం గ్రామ దేవతలైన కట్టమైసమ్మ, గాలి పోచమ్మ, గండి మైసమ్మ అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురువాలని, పంటలు బాగా పండాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన గ్రామ దేవతలనువేడకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. మమ్ములను చల్లంగా చూడాలని గ్రామస్తులు అమ్మవార్లకు మొక్కుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ తో పాటు వార్డు అధికారులు, మున్సిఫల్ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామదేవతలకు నిర్వహించిన పూజలో పాల్గొన్న అశోక్‌గౌడ్

# బైక్‌పై గంజాయి తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

**-3.323 కిలోల గంజాయి, ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్‌ల స్వాధీనం.. వివరాలు వెల్లడించిన గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి**



మాట్లాడుతున్న గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** గ్రామాల్లో గంజాయి విక్రయించినా, సేవించినా, విక్రయించిన వారికి సహకరించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ శివారులో ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా టిఎస్28 ఎం2790, టిఎస్08 జెపి6611 నెంబర్లు గల రెండు పల్సర్ ద్విచక్ర వాహనాలపై వెంకటేష్, బన్ని అనే వ్యక్తులు జగదేవ్‌పూర్ వైపు నుండి చేర్యాలకు వెళ్తుండగా వారిని పోలీసులు ఆపే ప్రయత్నంచేయగా వారు తప్పించుకోవడానికి ప్రయత్నించారు. దీంతో పోలీస్ సిబ్బంది వారిని చాకచక్యంగా పట్టుకొని చూడగా వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా తమ స్నేహితుడు పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రేమ్‌రాజ్ ఇంటికి విక్రయించడానికి వెళ్తున్నట్లు ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు ప్రేమ్ రాజ్ ఇంట్లో తనిఖీ చేయగా ఒక కిలో గంజాయి దొరికినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుండి మొత్తం 3 కిలోల 323 గ్రాముల గంజాయి, 6 సెల్‌ఫోన్‌లు, 2వేల నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గతంలో ప్రేమ్‌రాజ్, అరవింద్ అనే వ్యక్తులు వెంకటేష్, బన్నిల నుండి 2 కిలోల గంజాయిని రూ.24వేలకు కొనుగోలు చేసి వారు తాగడమే కాకుండా మిగిలినది బాలకిషన్, సంపత్, వెంకట్, మనోజ్‌లకు విక్రయించినట్లు తెలిపారు. అదేవిధంగా వారి స్నేహితుడు తేజ గతంలో దొంగిలించిన నెంబర్‌ప్లేట్ లేని పాషన్‌ప్రో బైక్‌ను తనకు ఇచ్చినట్లు చెప్పగా అట్టి బైక్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాగా అదుపులోకి తీసుకున్న మేడ్చల్ జిల్లా కాప్రా మండలం బాలాజీనగర్‌కు చెందిన కోహెడ వెంకటేష్, సోడె జశ్వంత్ అలియాస్ బన్ని, చేర్యాలమండలం పోతా రెడ్డి పల్లికి చెందిన కొమిరి ప్రేమ్‌రాజ్, మామిడాల అరవింద్, జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్‌కు చెందిన పోసానిపల్లి బాలకృష్ణ, జగదేవ్‌పూర్ మం డలం చాట్లపల్లికి చెందిన బింగి సంపత్, ముని గడప గ్రామానికి చెందిన పల్లెపాటి వెంకటేష్‌లను రిమాండ్‌కు తరలించినట్లు సిఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట సిపి ఆదేశాల మేరకు గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణకై ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళ వద్ద, వ్యాపార దుకాణాలు, హోటళ్ళు, కల్లు దుకాణాల వద్ద ఎవరైనా గంజాయి విక్రయించినా, తాగుతున్నట్లు కనిపించినా వెంటనే 100కు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. యువత బంగారు భవిష్యత్తును పాడు చేసు కోకుండా తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యత వహించాలని,వారి కదలికలపై దృష్టి పెట్టాలన్నారు. నిందితులను పట్టుకోవడానికి ప్రధాన పాత్ర పోషించిన ఎస్ఐ చంద్రమోహన్, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తుడు

**తలకొండపల్లి,ఆగస్టు 29 ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో శ్రీ కాళికామాత దేవి అమ్మవారి బోనా లు ఘనంగా జరిగాయి. అమ్మవారికి భక్తుడు బల్ల తారకేశ్వరరావు ఆ యన సతీమణి నీలమ్మ అమ్మవారికి వెండికిరిటం ఇత్తడి కవచం చేయిం చడం జరిగింది. గురువారం అమ్మవారికి అలంకరించారు. 510 గ్రాము ల వెండి కిరిటం ఇత్తడి కవచం విలువ సుమారు 1,32,000 విలువ ఉంటుందని కొలిచిన వారికి కొంగుబంగారం అమ్మవారు కోరికలు తీరు స్తుందని భక్తులు తమ కోరికలను తీర్చుకున్నారు. వారికి గుడి భక్తి బృం దం ఆ భక్తులైన కానుకలు సమర్పించిన బల్ల తారకేశ్వరరావుకు వారి సతీమణి నీలమ్మ వారిద్దరికీ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. గ్రామస్తులు అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రా మ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మాదయపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ ఎల్లమ్మ వృద్ధా ప్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం చనిపోవడం జరిగింది. ఈ విషయం స్థానిక కా ంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్‌రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ దహనం సంస్కారాలకు 3000 రూపాయలు ఆర్థిక సాయం స్థానిక నాయకుల ద్వారా అందిం చారు. ఈ కార్యక్రమంలో మాదయపల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఆయిల్ శ్రీనివాస్‌గౌడ్ ఎల్లాల్ ఉప సర్పంచ్ అజీజ్ తుడుం భాస్కర్ బయ్య రవికుమార్ చిల్కం రవి భూషమోని చంద్రమౌళి ముదిగొండ రవి ముదిగొండ పరుశరాములు ముదిగొండ ఎల్లయ్య ముది గొండ పరుశరాములు ముదిగొండ ప్రభాకర్ ముదిగొండ కిరణ్‌కుమార్ మాదిగాట్ల రాము బయ్య ఆంజనేయులు ముదిగొండ పరుశరాములు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**తలకొండపల్లి,ఆగస్టు 29 ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన కాటమోని చెన్నయ్య అనారో గ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వా రా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ విష న్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య రాములు నరేష్‌గౌడ్ శంకర్ మల్లేష్ వెంకటయ్య శ్రీను రాములు కుమార్ తిరుపతి గ్రామ పెద్దలు నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**మేడ్చల్, ఆగస్టు 29. ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు అమరం సరస్వతి మోహన్‌రెడ్డి, మల్లికార్జున్ ముదిరాజ్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సి పాలిటీలోని 4వ వార్డు పరిధి ఏజీ కాలనీలో మొక్కలు నాటారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే అది మన ల్ని రక్షిస్తుందని, అందుకు మొక్కలు నాటి వాటిని రంక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ స్వామి, బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్, శానిటేషన్ అధికారి నర్సిం హరెడ్డి, ఏజీ కాలనీ వాసులు సుభాష్‌రెడ్డి, మహేష్, జయ ప్రకాష్, ఫల్గుణరా వు, నాగేశ్వర్‌రావు, వెంగళరావు, ప్రదీప్, వాసు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోయిన సెల్‌ఫోన్ అప్పగింత : ఎస్ఐ

**పెద్దేముల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను భాధితునికి అప్పగించిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మం డలం అడ్కిచెర్ల గ్రామానికి చెందిన బత్వా పటేల్ అనే వ్యక్తి తన ఫోన్ పోయిందని గత మూడు నెలల క్రితం పోలీస్‌స్టేషన్‌లో సీఈఐఆర్ యా ప్ ద్వారా పిర్యాదు చేశాడు. పెద్దేముల్ పోలీసులు అట్టి ఫోన్‌ను సీఈ ఐఆర్ యాప్ ద్వారా ట్రేస్ అవుట్ చేసి అతడి ఫోన్‌ను గురువారం అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గిరి మాట్లాడుతూ ఎవరివైన ఫోన్‌లు పోగొట్టు కున్నచో సీఈఐఆర్ యాప్ ద్వారా అప్లికేషన్ చేసుకుంటే వారి ఫోన్లను తిరిగి అందించడంలోసహయం చేస్తామన్నారు.

## హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

**షాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్క హిందువు పరిరక్షించాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి శ్రీలతరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్టార్ గార్డెన్‌లో బజరంగ్‌దళ్ విభాగ్ కోకన్వీనర్ గూడెం రమేష్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా విద్యార్థులు శ్రీకృ ష్ణుడు, గోపికల వేషదారణలతో పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం భగవద్గీత శ్లోకాల పారాయణ, డ్యాన్స్‌లో మొదటి బహుమతి శ్రీచైతన్య హై స్కూల్, రెండవ బహుమతి అక్షర టాలెంట్ స్కూల్, కస్తుర్బాగాంధీ, మూడవ బహుమతి మాంటిసోరి స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక హిందూవు ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలన్నారు.

## ఎమ్మెల్యేపై దాడి చేసిన 25 మందిపై కేసు నమోదు

**షాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యపై సొంత పార్టీ నాయకులు దాడి చేసిన 25మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి అన్నారు. కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు.

## పహిల్వాన్ చెరువును పరిశీలించిన సిఐ

**షాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** గణేష్ ఉత్సవాల సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలోని పహిల్వాన్ చెరువును షాబాద్ సీఐ కాం తారెడ్డి పరిశీలించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం చేసే పహి ల్వాన్ చెరువు దగ్గర ఏర్పాట్లను పరిశీలించారు.

## షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి తీరు గర్హనీయం

### మీడియాను అగౌరవపరచడం భావ్యం కాదు

### షాద్‌నగర్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షుడు చంద్రశేఖర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 29) :** మీడియా పట్ల దురుసుగా మాట్లాడుతూ అగౌరవపరిచే విధంగా మాట్లాడిన షాద్‌నగర్ ఏసీపీ రంగ స్వామి తీరు గర్హనీయమని షాద్‌నగర్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షుడు మారం చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో షాద్‌నగర్ పట్టణంలో జరుగుతున్న పోలీసు శాఖకు సంబంధించిన కొన్ని సంఘటనల గురించి మీడియా కవరేజ్‌ని దృష్టిలో పెట్టుకొని మీడియాపై ఇలా కక్ష్య పెట్టుకొని మాట్లాడడం సరికాదని గౌరవ అధ్యక్షుడు చంద్రశేఖర్, అధ్యక్షుడు భానుచందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరసింహ్మా, ఉపాధ్యక్షులు బాల రాజేష్, రజాక్, ప్రవీణ్, జీటీవీ ఖాజాపాష, ఆంజనేయులు తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం పోలీస్ స్టేషన్‌కు మీడియా సమావేశం కోసం పోలీసులు పిలిచారని, ఈ క్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా సోదరు లతో పాటు కొంతమంది ప్రింట్ మీడియా ప్రతినిధులు హాజరయ్యామని తెలిపారు. ఈ నేపథ్యంలో మెయిన్ స్ట్రీమ్ మీడియా కోసం ప్రత్యేకంగా బైట్ అడిగిన సందర్భంగా స్థానిక ఏసీపీ రంగస్వామి "ఏయ్ బాబు ఇవి మానుకోండి" అంటూ చిర్రుబుర్రులాడారు. "ఏంటి తమాషాలా" మనిషికో గ్రూపు మనిషికో డైరీ అంటూ అన్ని గ్రూపులు చూడాలా, ఒకడు ఆ గ్రూపు, ఇంకొకడు ఈ గ్రూపు అంటూ అసహనం ప్రదర్శించారు. అసలు ప్రెస్‌మీట్‌లు పెట్టకూడదంటూ తన సిబ్బందికి మీడియా ముందు ఏసీపీ ఆదేశాలు జారీ చేయడం గమనార్హం అని తెలిపారు. ఇటీవల పట్టణంలో దళిత మహిళ సునీత ఉదంతంలో పత్రికలు, చానళ్లలో ప్రసారం కావడం, ఈ ఘటన అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వ యంగా స్పందించి విచారణకు ఆదేశించడంతో పలువురు పోలీసులపై కూడా చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉంటే షాద్‌నగర్ పట్టణంలో ఇటీవల కాల ంలో నడిబొడ్డున షటర్లు లేపి దొంగతనాలకు పాల్పడ్డారు. ఆరోజు పెట్రో లింగ్ వ్యవస్థ సరిగా లేదని కథనాలు మీడియాలో వచ్చాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకున్న పోలీస్ శాఖ అధికారి మీడియా సమావేశం సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులపై చిర్రుబుర్రులాడారు. సమాజంలో నాలుగో స్తంభం అయిన మీడియాను గౌరవించకుండా ఇలా కావాలనే ఉద్దేశంతో తమకు వ్యతిరేఖ వార్తలు వస్తున్నాయనే అక్కసుతో ఏసీపీ రంగస్వామి ఇలా మాట్లాడడం సబబు కాదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.ఏసీపీ రంగస్వామి వ్యవహారాన్ని ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

## బద్దం వివాహ వేడుకలకు ఎంపి, ప్రముఖుల హాజరు

**ఘట్‌కేసర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి-స్వప్న దంపతుల కూతురు అమూల్య-రాజశేఖర్‌రెడ్డిల వివాహం ఘనంగా జరిగింది. అవుషాపూర్‌లోని రాక్ కన్వెన్షన్‌లో నిర్వహించిన వివాహ వేడుకల్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సర్వేసత్యనారాయణ, చేర్యాల్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## చికెన్ వేస్టేజ్ టెండర్ దక్కించుకున్న ఖురేషీ ట్రేడర్స్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 29) :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చికెన్ వేస్టేజీని తరలించేందుకు షాద్‌నగర్ మున్సిపాలిటీ షీల్డ్ కవర్ టెండర్లను ఆహ్వానించింది. ఇందులో మొత్తం ఆరు మంది టెండర్లను దాఖలు చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో షీల్డ్ కవర్ టెండర్లను తెరిచిన అధికారులు ఆయా టెండర్‌దారులు సమర్పించిన పత్రాలను పరిశీలించారు. నిబంధనల ప్రకారం అన్ని రకాలుగా యోగ్యత ఉన్న ఖురేషీ ట్రేడర్స్ రూ.35,78,600 లకు చికెన్ వేస్టేజీ సేకరించి రవాణా చేసేందుకు టెండర్ దక్కించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న తెలిపారు.

## ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : ఎమ్మార్వో

**కేశంపేట,ఆగస్టు 29 ప్రభాతవార్త** ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిం చాలని కేశంపేట తహసీల్దార్ ఆజం అలీ అన్నారు. గురువారం మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో బూతు లెవల్ అధికారులను సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కుకోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరి ఇంటికివెళ్లి ఒక్కొక్కరిని పరిశీలించి పూర్తి వివరాలు సేకరించాలని ఇక్కడే ఉంటున్నారా, వలస వెళ్లారా అన్న వాటిపై క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సిబ్బందికి సూచించారు. చనిపోయిన వారిని ఓటర్‌లీస్టులో నుంచి తొలగించి అర్హులైన వారిని ఓటు హక్కుకు దరఖాస్తుచేసుకునేలా చూడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సర్వేలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

**దౌల్తాబాద్,ఆగస్టు 29,ప్రభాతవార్త:** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి దౌల్తాబాద్ ఎస్ఐ రవిగౌడ్ గురు వారంరోజు అందించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన ఎడ్లకాడి మొగులప్ప అనే వ్యక్తి కి సంబంధించినటువంటి మొబైల్ ఫోన్ పోయినట్లు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,ఆ వ్యక్తి యొక్క ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ ట్రేస్ చేసి కేరళ రాష్ట్రం నుండి రికవరి చేసి బాధితునికి అందజేయడం జరిగిందన్నారు.ఈ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్లను తిరిగి పొందవచ్చని ఎస్సై తెలిపారు.

## మేడ్చల్ జోనల్ క్రికెట్ సెలక్షన్ టోర్నమెంట్

**మేడ్చల్, ఆగస్టు 29. ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా జోనల్ క్రికెట్ టీం సెలక్షన్ టోర్నమెంట్‌ను గురువారం మేడ్చల్‌లో నిర్వహించారు. అండర్ 14, అండర్ 17 విభాగంగా క్రీడాకారులకు జోనల్ సెక్రెటరీ వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్‌లో గల క్రికెట్ గ్రౌండ్‌లో టోర్నమెంట్ నిర్వహించి సెలక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షులు పలుపు గోవర్ధన్‌రెడ్డి

## బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

### మండల అధ్యక్షుడు పలుపు గోవర్ధన్‌రెడ్డి

**గుమ్మడిదల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ గుమ్మడిదల మండల కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షులు పలుపు గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు విరివిగా పాల్గొని బీజేపీ సభ్యత్వం పొందుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఆధునిక అగ్ర రాజ్యాలతో పోటీ పడుతూ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ప్రజలకు బీజేపీ నమ్మకం పెరిగిందని, రాబోవు రోజుల్లో బీజేపీకి దేశం మొత్తంగా ప్రజల పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు రామ్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, యాదగిరి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గిద్ద రాజు, ఉపాధ్యక్షులు ఐలేష్, గుమ్మడిదల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సృజన లక్ష్మీ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు నర్సింలు, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎంఆర్ఎఫ్ : ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) పేదలకు ఒక వరమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ అన్నారు.గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో చిలిపిచెడ్ మండలానికి చెందిన బాయికాడి ఎల్లమ్మ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.32,500 మంజూరు కాగా చెక్కును ఆమె కుటుంభ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్‌తో పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ లతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

**నర్సాపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** ఈనెల 30 నుండి రెండు రోజుల పాటు నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నర్సాపూర్ మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి బుచ్యానాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి క్రీడా పోటీల్లో అండర్ 12, అండర్ 17 బాల బాలికలు పాల్గొంటారని తెలిపారు. కాగా పోటీల్లో విద్యార్థులకు కబడ్డి, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడలుంటాయన్నారు. ఈమేరకు శుక్ర, శని వారాలు రెండు రోజుల పాటు ఈ క్రీడలు కొనసాగుతాయని తెలిపారు. ఈమేరకు నర్సాపూర్ మండల పరిధిలోని అన్ని యుపిఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు తప్పని సరిగా పాల్గొని విజయవంతం చేయాలని ఎంఈవో బుచ్యానాయక్ కోరారు.

## రుణమాఫీ కాని రైతుల కోసం గ్రామాల్లో సర్వే

**నర్సాపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** రుణమాఫీ కాని రైతులకు సంబందించి కుటుంభ నిర్ధారణ చేయవల్సిఉన్న రైతుల వివరాలు కోసం గ్రామాల్లో సర్వే ను నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్ మండల వ్యవసాయ అధికారి దీపిక తెలిపారు. గురువారం నర్సాపూర్ మండలంలోని లింగాపూర్, నారాయణపూర్,కాజీపేట, మంతూరు, రెడ్డిపల్లి గ్రామాల్లో ఈ రైతుల కుటంభ నిర్ధారణ సర్వేను నర్వహించారు. ఈ సందర్బంగా ఏవో దీపిక మాట్లాడుతూ రుణమాఫీకి సంబందించిన రైతుల కుటంబ వివరాల కోసం సర్వే కొనసాగుతుందని అన్నారు. ఈ రోజు లింగాపూర్, నారాయణపూర్, కాజీపేట, మంతూరు, రెడ్డిపల్లి గ్రామాల్లో సర్వేను నిర్వహించి రైతుల కుటుంభ నిర్ధారణ చేయడం జరిగిందని తెలిపారు.ఈ మేరకు రైతులు షెడ్యుల్ ప్రకారం గ్రామాల్లో అందుబాటులో ఉండి వ్యవసాయ అధికారులకు వివరాలు అందించి నమోదు చేసుకోవడంలో తమకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నర్సాపూర్ మండల వ్యవసాయ అధికారి ఏవో దీపిక తో పాటు మండల వ్యవసాయాధికారిణి దీపిక,వ్యవసాయ విస్తీర్ణఅధికారి దుర్గా ప్రసాద్, ఏటిఎం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

**మేడ్చల్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** జిల్లాలో బిజెపి పార్టీని మరింత పటిష్ట పర్చే విదంగా ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదును విజయవంతంగా చేపట్టాలని పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మేడ్చల్ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో గురువారం మేడ్చల్ ఉమ్మడి మండల బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీని సంస్తాగతంగా అభివృద్ది చేసే దిశలో భాగంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. సిద్దాంత పరంగా పార్టీలో ఏండ్ల నుంచి కమిటీలు వేయడం జరిగిందని అన్నారు. అనేక సంవత్సరాలుగా పార్టీలో ఉండి పార్టీ అభి వృద్దికి ఎందో మంది కార్యకర్తలు కృషి చేస్తున్నారని, ఇటీవల ఎందో మం ది పార్టీలో చేరారని తెలిపారు. పార్టీలోని ప్రతి కార్యకార్త సభ్యత్వాని తీసు కోవాలని, అదే విదంగా పార్టీలో చేరిన వారితో సభ్యత్వం చేయించాలని ఆయన కోరారు. అదే విదంగా ప్రధాని నరేంద్రమోడి దేశంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో సభ్యత్వ నమోదు ఇంచార్జ్ శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అంజనేయులు, ప్రధాన కార్య కర్శులు ప్రేమ్‌దాస్, శ్రీశైలం, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అర్జున్, నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డి, భూపాల్, రాజు, శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం, శ్రీనివాస్, అవినాష్, అర్జున్, మధుసూదన్, మహేష్, మల్లేష్ యాదవ్, ఈశ్వర్, నరేందర్, అంజనేయులు, వంశీధర్‌రెడ్డి, బాలేష్, బాలయ్య, బాలకృష్ణ, అశోక్, బాబు గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల కార్యవర్గం ఎన్నిక

**షాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలో పీఆర్టీయూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి జక్కని బందయ్య తెలిపారు.గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌యాదవ్, మహేందర్‌రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా దేవిడ్‌రెడ్డి,ప్రధానకార్యదర్శిగా కృష్ణ, గౌరవ అధ్యక్షు నిగా అంజయ్య, మండల అసోసియేషన్ అధ్యక్షునిగా ఖాజాపాష, కార్యదర్శిగా గోవింద్, మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా సుశీల, కార్యదర్శిగా సునీతలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉపాధ్యాయ సమస్యల సాధనలే పీఆర్టీయూ సంఘం ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఏ ఉపాధ్యాయుడికి కష్టం వచ్చిన వెంటనే స్పందించి వారి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. 50శాతం ఫిట్మెంట్‌లో పీఆర్సీని సాధిస్తామన్నారు. ఈహెచ్ఎస్ హెల్త్ కార్డ్ కూడా త్వరలో తీస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో ఐదువేల ఫోస్టు లను ప్రభుత్వంతో ఒప్పించి అనుమతి తీసుకుని అతిత్వరలో బీఈడీ, డీఈడీతో సంబంధం లేకుండా అందరికి వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింలు, గోవింద్ ఉన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 29,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వనంపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తు బదిలీపై వెళ్లి న ఉపాధ్యాయులకు గ్రామస్తులు గురువారం ఘనంగ సన్మాణం చేశారు. బదిలీపై వెల్లిన శేఖర్‌గౌడ్, తులశీకృష్ణలను వారు శాలువాలు, పూల మాళలతో సత్కంరించారు. మాజి సర్పంచ్ కవితగోపాల్‌రెడ్డి, రాములు, పరమేశ్వరి, సునిత, సుమలత, శివారెడ్డి, ప్రేమ్‌సాగర్, నీల మోహన్, నరేందర్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి

## అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి

**హుస్నాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకుని ప్రతీ కార్యకర్త పని చేయాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు బూత్‌కు 200 తగ్గకుండా సభ్యత్వాలు చేయించాలని సూచించారు. పార్టీలో ఎవరికి ఎలాంటి సమస్యఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు పోటీ చేసేఉందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. వచ్చే సర్పంచ్, జడ్పిటిసి, ఎంపిపి ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా తమ సత్తా చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు లక్కిరెడ్డి తిరుమల, కుమారస్వామి, రవిందర్ రెడ్డి, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, పృద్వీ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను కుక్కల కరుస్తున్న పట్టించుకోరా ?


విద్యార్థుల పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లి గ్రామ పరిధిలో ఉన్న సాంఘీక సంక్షేమ పాఠశాలలో ఓ కుక్క ముగ్గురు విద్యార్థులపై దాడి చేయడం సిబ్బంది నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్‌భాను అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ సిద్దిపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం గురుకుల హస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు విద్యార్థులను కుక్క కాటువేసిందన్నారు. హాస్టల్‌కు సరిహద్దు గోడలు లేకపోవడం సరికాదన్నారు. ప్రహారి గోడ పూర్తి స్థాయిలో నిర్మించాలన్నారు. హాస్టల్ పరిసరా ప్రాంతాలలో అపరిశుభ్రత నెలకొందని సిబ్బంది పట్టించుకోవడం లేదన్నారు. అపరిశుభ్రతతో విద్యార్థులు రోగాల బారినపడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కార్యక్రమంలో వినయ్, నవదీప్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడ, తెలుగు భాషా దినోత్సం


విద్యార్థి, ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** జాతీయ క్రీడా, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ, తెలుగు భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం తెలుగు పండితురాలు మాదవీలతను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నారోజు శంకరాచారి, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయులు నాగయ్య, శ్రీనివాస్‌రావు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## భారత క్రీడా రంగానికి స్ఫూర్తి ధ్యాన్‌చంద్ : నరేందర్‌రెడ్డి


మొక్కలు నాటుతున్న నరేందర్‌రెడ్డి

**హుస్నాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** భారత క్రీడా రంగానికి స్ఫూర్తి ధ్యాన్ చంద్ అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా వి.నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని అల్ఫోర్స్ పాబ్లిక్ స్కూల్‌లో ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఒనివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ క్రీడా రంగానికి ధ్యాన్‌చంద్ వన్నె తెచ్చారని గుర్తు చేశారు. హాకీ క్రీడలో తనదైన శైలిలో పోటీకిదిగి దేశానికి వరుసగా మూడు బంగారు పతాకాలు తీసుకొచ్చి చరిత్ర సృష్టించి దేశ చరిత్రకు కీర్తి, ప్రతిష్టలను రెట్టింపు చేశారన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ వేడుకల్లో విద్యార్థులను వివిధవిభాగాలుగా విభజించి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు...

**శివ్వంపేట, ఆగస్టు29 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన మత్స్య కార్మిక సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మత్స్యకార సంఘం సభ్యులు కొడాలి నాగేష్, కామిని కిషన్, గంగారాం, జీడిపల్లి రాజు, కృష్ణ, పూస నాగరాజు, సత్తయ్య, కిషన్, నర్సింగరావు, ముదగల సంజీవులుకు ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్‌లు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్త, సోమన్నగారి రవిందర్‌రెడ్డి, వారాల గణేష్, ప్రభులింగం, ఇసుగారి అరుణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

# హైడ్రాను స్వాగతిస్తున్నాం

## బిఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

**గుమ్మడిదల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న శిఖం, ఎఫ్‌టీఎల్, నాలాలు, రోడ్లు, చెరువులను కబ్జాచేసి నిర్మాణం చేపట్టిన అక్రమార్కుల పట్ల హైడ్రా పేరుతో అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతున్న ఈ మహోన్నత కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నట్లు గురువారం సిజీఆర్ ట్రస్టు చైర్మన్ బీఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ అంటేనే వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతమని, తాతముత్తాతల నుండి కాలక్రమేనా వ్యవసాయ ఆధారిత తాగునీరు, కొన్ని సంవత్సరాలుగా చెరువు, కుటలను కాపాడుకోంటు రావడం జరిగిందని, అలాంటిచెరువులను ప్రస్తుతం రియల్టర్లు, అక్రమార్కులు ఆక్రమించుకోవడతో అవి కనుమరుగు అయ్యే స్థితిలోకి తెచ్చారన్నారు. చెరువు కుంటలను కబ్జాచేసి ఆర్థికంగా స్వలాభం పొందుతున్న ఎలాంటి సంస్థలు అయినా నిర్మాణాలు చేపట్టిన వాటికి కూల్చివేతలు చేపట్టడం, అలాంటి వారికి సరైన సమయంలో హైడ్రా పేరుతో నోటీసులు జారీ చేసి బంధుమిత్రులు, ఎంతటి బడా నాయకులు అనే బేధం లేకుండా ముక్కు సూటిగా నిర్ణయాలు తీసుకొని కూల్చివేతలు చేస్తున్న అధికారులకు, ముఖ్యమంత్రికి ప్రత్యేక వందనాలు తెలిపారు. హైడ్రా కమిషన్‌కు పూర్తిగా మద్దతు ఇవ్వడంతోపాటు స్వాగతిస్తున్నామని అన్నారు.

అక్రమార్కుల చేతుల్లో ప్లాట్లు, విల్లాలు కొని బలైన సామాన్య ప్రజలకు ఏదైనా మార్గం చూపించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవా లని కోరారు. చెరువులు, కుంటలు, నాలాలు, రోడ్లు, ఇలా చెప్పుకుంటూపోతే స్వలాభం కోసం విపరీతంగా కబ్జాలు చేస్తూ సామాన్య ప్రజలకు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. అలాంటివారికి తగిన సమయంలో గుణపాఠం చెబుతూ సొమ్ము చేసుకున్న వారిని కూడా బాధ్యులుగా చేస్తూ సామాన్య ప్రజలకు మార్గం చూపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బడా నాయకులకు, రియాల్టర్లకు సహకరించిన అధికారులు ఎవ్వరైనా సరే వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేసి సరైన గుణపాఠం చెప్పే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. హైడ్రాకు సహకరిస్తున్న అన్ని రకాల శాఖల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ హుస్సేన్

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 29 ప్రభాతవార్త:** గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని గురువారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థుల సంపూర్ణ మానసిక వికాసం కేవలం మాతృభాష వల్లనే జరుగుతుందని తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలిపారు. తెలుగు శాఖాధిపతి డాక్టర్ వామనమూర్తి మాట్లాడుతూ వ్యవహారికి భాష అములుకై గిడుగు రామమూర్తి పడిన తపన వివరించారు. నేటి విద్యార్థులకు బడి పలుకుల భాష కాదని, పలుకు బడుల భాష అవసరమని, పరిపూర్ణ మానసిక వికాసానికి తెలుగు భాషనే ప్రధానమని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మహేంద్రుల గణపతి, డాక్టర్ మల్లేశం, డాక్టర్ రాజాగౌడ్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్‌శర్మ, డాక్టర్ అరుంధతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

### ఎంపీడీవో ఉమాదేవి, ఎంఈవో జెమినీ ఎస్ఎస్ కుమారి


క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీడీవో, ఎంఈవో

**గుమ్మడిదల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. గురువారం గుమ్మడిదల మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద స్మార్ట్ కిడ్స్ ప్రైవేట్ పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడల్లో పాల్గొనడానికి 14, 17 సంవత్సరాల లోపు మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నప్పుడు పాఠశాల ప్రాంగణాలలో క్రీడలు ఆడే వాళ్లమని గుర్తు చేసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించకపోవడం పల్ల విద్యార్థుల్లో ఉత్సాహం తగ్గిపోయిందన్నారు. నేడు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని సూచించడతో అన్ని పాఠశాలల్లో ఉన్న ఫిజకల్ డైరెక్టర్లు క్రీడా నైపుణ్యం ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి పోటీల్లో పాల్గొన్నారు. వేదికపై వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు వీక్షకులను ఆలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో జెమినీ ఎస్ఎస్ కుమారి, బొంతపల్లి ప్రధానోపాధ్యాయులు డి.రాంబాబు, గుమ్మడిదల ప్రధానోపాధ్యాయురాలు కె.సుబ్బలక్ష్మీ, అన్నారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సొలిన్య, కానుకుంట ప్రధానోపాధ్యాయురాలు విబి. నీరజ, దోమడుగు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అనంతారం ప్రధానోపాధ్యాయులు గోపాల్ కుమార్, ఎస్‌వీహెచ్ఎస్ ప్రిన్సిపల్ చిమ్ముల లత జైపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పీడీలు కాంతం, ఏసుపాదం, విజేత, సువర్ణ, పీఆర్టీయూ కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, రామచంద్రారెడ్డి, శివకుమార్, యూటీఎఫ్ ప్రసాద్, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అందించిన ఎస్ఐ

**కోహెడ, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన కొత్త రమేష్ గతంలో మొబైల్ ఫోన్ పోగొట్టుకుని కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన సీఈఐఆర్‌లో ధరఖాస్తు చేసుకోగా ఫోన్ ఐఎంఈఐ నంబర్ ద్వార ఫోన్ ట్రేస్ చేసిన పోలీసులు గురువారం రోజున ఆ సెల్‌ఫోన్ స్వాదీనం చేసుకున్నారు. సెల్ ఫోన్ స్వాదీనం చేసుకున్న కోహెడ ఎస్ఐ అభిలాష్ బాదితున్ని కోహెడ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అందజేశారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా సెల్ ఫోన్లు పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా సీఈఐఆర్‌లో నమోదు చేసుకుని పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలన్నారు. ఇలా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న ఎంతో మంది సెల్‌ఫోన్లను ఇదివరకే పోలీస్‌శాఖ పట్టుకుని బాదితులకు అందజేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ భూములపై అధికారుల నజర్

### -పాండవుల చెరువు భూమి పరిశీలించిన అధికారులు

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చెరువు కుంటలకు సంబంధించి కబ్జా అయిన భూములపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించారు. అందులో భాగంగా గురువారం గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువు, ప్రజ్ఞాపూర్‌లోని జగదేవ్‌పూర్ రోడ్డులో గల 131 సర్వే నెంబర్ భూమిని పరిశీలించారు. గత వారం పది రోజుల నుండి సోషల్ మీడియాలో చెరువు కుంటలు కబ్జా అవుతున్నాయని వైరల్ కావడంతో అధికారుల దృష్టికి పోవడంతో అధికారులు చెరువు, కుంటలను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో హైడ్రా విధానాన్ని ప్రవేశపెట్టడంతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో చెరువు, కుంటలకు సంబంధించి భూమి కబ్జా కాకుండా అధికారులు ముందస్తుగా సర్వేయర్లతో సర్వే చేయించి అద్దులు పెట్టే కార్యక్రమాన్ని చేస్తున్నారు. ప్రభుత్వ భూముల కబ్జాపై స్థానిక తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌ను వివరణ కోరగా ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని, చెరువు, కుంటల వద్ద అక్రమ నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, మున్సిపల్ పరిధిలోని చెరువు, కుంటలు కబ్జాకు గురైనట్లు తమకు సమాచారం అందిందని, వాటిని వెంటనే సర్వే చేయించి అద్దులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అందులో భాగంగా గురువారం ఇరిగేషన్ అధికారులు ఏఈఈ శ్రీకాంత్, రెవెన్యూ అధికారి కృష్ణ, సర్వేయర్ సిద్దార్థలు కలిసి చెరువు కుంటలను పరిశీలించినట్లు తెలిపారు.


పాండవుల చెరువు భూమిని పరిశీలిస్తున్న అధికారులు


టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం దృశ్యం

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

### టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. సంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని మాచవరం, ర్యాలమడుగు, పేరూరు, రాజ్‌పల్లి, మక్తభూపతిపూర్, శివాయిపల్లి, కొంటూరు వెంకటాపూర్ పాఠశాలల్లో టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. సంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిఫైడ్ సర్వీస్ పెన్షన్ ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలిగించే చర్య సీపీఎస్‌కు ప్రతిరూపమే పెన్షన్ పథకం, పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కరువు భత్యం వెంటనే చెల్లించాలి, యూనిఫైడ్ సర్వీస్ రూలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎం. సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బి. యాదగిరి, జిల్లా కార్యదర్శి ఎండి. నజీరుద్దీన్, మెదక్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సురేందర్, పి. నాగరాజ్, హవేళిఘనపూర్ ప్రధాన కార్యదర్శి పీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేటలో 2కె రన్

**కొల్చారం, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు సౌజన్యంతో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గురువారం పాఠశాల విద్యార్థులకు 2కే రన్ పోటీలను నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరనలో జ్యోతి ప్రజ్వలన చేసి ఈ పోటీలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు చండీప్రియ, ఆంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో విజేతలుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం అభినందనీయమని, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోనాపూర్ మాజీ సర్పంచి కన్నారం రమేష్, నాయకులు ఆరె రవీందర్, దత్తురావు, రంగంపేట వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీధికుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి : మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో గతకొంత కాలంగా వీధికుక్కలు ఎక్కువ కావడంతో మున్సిపల్ పాలకవర్గం వీధికుక్కల నియంత్రణకు గురువారం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఆనిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 1,8,9,10 వార్డుల్లో వీధి కుక్కలకు పట్టుకెళ్ళి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్యలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీధికుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని, కుక్క కాటుకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. వీధి కుక్కలకు అవసరమగు టీకాలతో పాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీధి కుక్కల నియంత్రణ కార్యక్రమానికి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సహకరించాలన్నారు. 20 వార్డుల్లో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్ రహీం, గంగిశెట్టి చందన రవీందర్, బొగ్గుల చందు, మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, నాయకులు, వార్డు సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెజుగామలో రుణమాఫీ కాని రైతుల సర్వే

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో గురువారం వ్యవసాయాధికారులు పర్యటించి రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాధవి మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతుల వివరాలను తమకు తెలియజేయాలని, కొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేదని, రుణమాపీ కాని రైతులు వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివారెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు

## పశు సంపద ఉత్పత్తితోనే రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం

### ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటీవ్ అధికారి డాక్టర్ రాంజీ

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** రైతులను ఆర్థికంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు మేలురకం జాతి పశుసంపద పునరుత్పత్తి లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటీవ్ అధికారి డాక్టర్ రాంజీ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని ప్రాంతీయ పశువైద్య కార్యాలయంలో గోపాలమిత్రులు, పశువైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా గేదెలు, ఆవులకు మేలుజాతి లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించి ఆడ దూడలను ఉత్పత్తి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మారుతున్న కాలానుగుణంగా నూతన సాంకేతికతను రైతుల ముంగిట చేర్చి మేలు జాతి పశువుల సంఖ్య పెంపుదలతో పాల ఉత్పత్తి, పాడి రైతుల ఆదాయం పెంచడం దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేలుజాతి లింగ నిర్ధారిత వీర్యం 675 రూపాయల విలువ చేస్తుండగా ప్రభుత్వం రూ.425 సబ్సిడీ ఇస్తుందని, అయితే వందశాతం ఆడ గేదెలు, ఆవుదూడల ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు తీసుకుంటుండగా ఇందులో గోపాల మిత్రులు, పారా సిబ్బంది, పశుసంవర్ధక శాఖ అధికారులు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ పథకాన్ని ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు కొనసాగిస్తుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

## విద్యాధరిలో రేపు శని త్రయోదశి మహోత్సవం

**వర్గల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** శ్రీవిద్యాధరి క్షేత్రానికి అనుబంధంగా వెలసిన శ్రీశనీశ్వర క్షేత్రంలో ఈనెల 31వ తేదీన శని త్రయోదశి మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ శనివారం తెల్లవారుజామున ఈ మహోత్సవానికి వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య అంకురార్పణ జరుగుతుందని, మకర, కుంభ, మీన, వృశ్చిక, కర్కాటక రాశులు కలిగిన భక్తులు స్వామివారిని తిల తైలాభిషేకం నిర్వహించవచ్చని స్పష్టం చేశారు. శనివారం రోజున త్రయోదశి తిథి కలిసి వచ్చే సందర్భాన్ని పురస్కరించుకొని శ్రేష్టమైన రోజుగా భావిస్తూ శని త్రయోదశి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శని త్రయోదశి పర్వదినాన స్వామివారిని నల్లటి నువ్వులు, నల్లటి వస్త్రం, నువ్వుల నూనెతో అభిషేకిస్తే ఆ కుటుంబానికి శని దోష నివారణ తప్పుతుందని తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే భక్తులను కస్టాల నుంచి గట్టెక్కించే కరుణామూర్తి శనీశ్వరుడని అన్నారు. శని త్రయోదశి సందర్బంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు జానెట్

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**జగదేవ్‌పూర్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని సెయింట్ విన్సెంట్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం విద్యార్థులకు పలు రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానెట్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తమ పాఠశాలలోని విద్యార్థులందరికీ ఖోఖో, కబడ్డీ, రన్నింగ్ తదితర క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించామన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది అలీన, శాలి, రేణు, పిఈటి శ్రీకాంత్, సిబ్బంది ఇబ్రహీం, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓడిఎఫ్ జడ్పీహెచ్ఎస్‌లో రన్ ఫర్ ఫిట్‌నెస్


రన్ ఫర్ ఫిట్నెస్‌ను ప్రారంభిస్తున్న హెచ్ఎం జయంతి వాణి

**కంది, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయుధ కర్మాగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓడిఎఫ్‌లో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురష్కరించుకుని రన్ ఫర్ ఫిట్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రన్‌ఫర్ ఫిట్నెస్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి జయంతి రాణి జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి సిహెచ్ విజయభాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ రజిత, ఎస్ రవీందర్, చవాన్ సుభాన్‌సింగ్, ఏ శ్రీనివాసరావు, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షంలోనే కబడ్డీ ఆడిన విద్యార్థులు


పుల్కల్‌లో భారీ వర్షంలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

**పుల్కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం ఎస్‌జిఎఫ్ క్రీడలు మండల స్థాయిలో నిర్వహించారు. గురువారం పోటీలు ఫైనల్‌కు చేరుకోవడంతో వర్షం కురుస్తున్నా విద్యార్థులు వర్షంలోనే కబడ్డీ ఆడారు. ఫైనల్‌కి ఆగకుండా భారీగా వర్షం కురియడంతో ఉపాధ్యాయులు పోటీని శుక్రవారానికి వాయిదా వేశారు.

## రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరించిన ఏఓ


మల్చెల్మలో రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరిస్తున్న ఏఓ లావణ్య

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్చల్మె, ఆనెగుంట గ్రామాల్లో రుణమాఫీ కాని రైతుల కుటుంబ వివరాలను మండల వ్యవసాయ అధికారి లావణ్య సేకరించారు. రైతుల ఇండ్ల కాడికి ఏఓ లావణ్య వెళ్లి రైతుల నుంచి పట్టాదారు పుస్తకాలు, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులను పరిశీలించి వ్యవసాయ శాఖ రూపొందించిన ఒరైతు రుణమాఫీ వైబ్‌సైట్లో కుటుంబ సభ్యులు ఫోటలను పొందుపరిచి నిర్ధారణ చేసి అప్రూవల్ కొఒరకు నివేదిస్తున్నారు. ఈ నెల 30న మండల పరిధిలోని రంజోల్‌లో, మధ్యాహ్నం గోవిందపూర్‌లో సర్వే నిర్వహిస్తామన్నారు. రైతులు అందుబాటులో ఉండాలని ఏఓ లావణ్య సూచించారు. కార్యక్రమంలో మల్చల్మ ఏఈఓ శివప్రియ, హోతి బి ఏఈఓ వీరేందర్, రైతులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు : ఎస్ఐ

పుల్కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త: మైనర్‌లకు వాహనాలు ఇవ్వకూడదని ఉమ్మడి పుల్కల్ ఎసై క్రాంతి పటేల్ సూచించారు. మైనర్‌లకు వాహనాలు ఇస్తే వారు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు తోలుతూ తాము ప్రమాదాలకు గురవడంతో పాటు ఎదురుగా వచ్చే వాహనాల చోదకులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సెప్టెంబర్ 2 నుంచి బిజెపి సభ్యత్వ నమోదు

### -పార్టీ మండల అధ్యక్షుడు కోణం విఠల్

**పెద్దశంకరంపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త:** సెప్టెంబర్ 2వ తేదీ నుండి బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామీణ స్థాయిలో బీజేపీ సభ్యత్వ నమోదుకు నాయకులు, కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని మండల బీజేపీ అధ్యక్షులు కోనం విఠల్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు ప్రతి బూత్‌లో 200 మందికి పైగా తగ్గకుండా సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. మెదక్ జిల్లాలో పెద్దశంకరంపేట మండలంలో అత్యధిక స్థాయిలో బీజేపీ పార్టీలో సభ్యత్వం చేయించేలా ప్రణాళికలు రూపొందించుకొని కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. బీజేపీలో సభ్యత్వం పొందడానికి 8800002024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు బండల శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ, సుభాష్, అంజయ్య, సురేష్, విజయ్ కుమార్, రాజు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న కోణం విఠల్



విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## బంగారు భవిష్యత్తుకు క్రీడలు అవసరం

### -క్రీడా దినోత్సవంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** బంగారు భవిష్యత్తుకు విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ క్రీడా మైదానంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించడంతో పాటు క్రీడలపై వివరించి ఆసక్తి చూపేలా ప్రోత్సహించాలన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే టాస్ వేసి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, నాయకులు పండరిరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు రమేష్ చౌహాన్, మాజీ ఎంపిపి పాల్గొన్నారు.

### టేక్మాల్‌లో 2 కె రన్



2కెరన్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులుఅందజేస్తున్న దృశ్యం

**టేక్మాల్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని టేక్మాల్‌లో విద్యార్థులకు 2కే రన్ పోటీని నిర్వహించారు. టేక్మాల్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు నిర్వహించిన 2కే రన్‌లో గెలుపొందిన విద్యార్థులకు టీయుడబ్ల్యుజె టేక్మాల్ ప్రెస్‌క్లబ్ ప్రథమా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు అర గంట వ్యాయామం తప్పని సరిగా అలవాటు చేసుకోవాలన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాదయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆనంద్, పిఈటీ మధు, నర్సింలు, నాయకులు వీరప్ప, రవి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

**చౌటకూరులో...**



చౌటకూరులో రన్‌ఫర్ ఫిట్‌నెస్‌లలో పాల్గొన్న విద్యార్థులు

**చౌటకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులతో రన్‌ఫర్ ఫిట్‌నెస్‌లో భాగంగా ఒక కిలో మీటరు పరుగును నిర్వహించారు. ఎన్‌సిసి అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో సాగిన రన్ ఫర్ ఫిట్‌నెస్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రాయసముద్రంను పరిశీలించిన మేయర్ విజయలక్ష్మి



రాయసముద్రం చెరువును కార్పొరేటర్‌తో కలసి పరిశీలిస్తున్న మేయర్

**రామచంద్రాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా ముగిసేందుకు గురువారం హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్‌తో కలిసి రాయసముద్రం చెరువును పరిశీలించారు. మేయర్ విజయలక్ష్మిని కార్పొరేటర్ పుష్పనగేష్ పూలమొక్కల అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మేరయ్‌కు పలు వినతులుచేశారు. రానున్న గణేశ్ నిమజ్జనానికి రాయసముద్రం చెరువులో గుర్రపుడెక్క తొలగించాలని, చెరువు చుట్టూ బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాల అలంకరణ ఉండాలని, చెరువుకట్ట రోడ్డు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించాలని, నిమజ్జనం అనంతరం కోనేరులో నీరు మార్చి గణపతిలను, ఇరత సామాగ్రిలను తొలగించాలని, క్రేన్‌లు 13 రోజులు అందుబాటులో ఉండేలా చూడాలని మేయర్ విజయలక్ష్మికి కార్పొరేటర్ వినతి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓల్డ్ రామచంద్రాపురం, రామచంద్రారెడ్డ నగర్ కాలనీ వాసులతో మేయర్ కాసేపు ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### సిర్గాపూర్‌లో మేజర్ ధ్యాన్ చంద్‌కు ఘన నివాళులు

**సిర్గాపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** భారత హాకీ మాంత్రికులు ధ్యాన్ చంద్ జయంతిని పురష్కరించుకుని మండల కేంద్రమైన సిర్గాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయంతి వేడుకలు జరుపుకున్నారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నాగారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ధ్యాన్‌చంద:కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపి



మాట్లాడుతున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్వీ కన్వెషన్ హాల్‌లో జహీరాబాద్ అసెంబ్లీలోని ఆయా మండలాల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ శెట్కార్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి వెళ్లిపోయినా సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించకుండా ఇబ్బందులు ఎదురైనా పథకాలను అందిస్తున్నారని గుర్తుచేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలో 610 మంది లబ్ధిదారులకు 6 కోట్ల 17 లక్షలరూపాయల చెక్కులను అందచేయడం జరిగిందన్నారు. అర్హులైన అందరికి 200 యూనిట్ల కరెంటును ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులకు 2లక్షల వరకు రుణమాఫీ చేసిందన్నారు. పలు సాంకేతిక కారణాలతో కొందరి రుణాలు మాఫీ కాలేదని, వివరాలు సేకరిస్తున్నామని, అర్హులైన అందరికి రుణాలను మాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో మంజూరు అయిని నీమ్జ్ పారిశ్రామిక వాడలో కేంద్ర ప్రభుత్వం 3475 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ స్మార్ట్ సిటీని ఏర్పాటు చేయనున్నట్ల కేంద్ర మంత్రి ప్రకటించారని అందుకు రాష్ట్రం తరపున కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీతో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం తథ్యమన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీమ్స్‌లో నూతనంగా హూందాయి పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. జహీరాబాద్‌లో సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ ఆర్‌డిఓ ఎస్ రాజు, తహసీల్దార్ రవీందర్, కాంగ్రెస్ నాయకులు కండెం నర్సింలు, హుమంతరావుపాటిల్, నరసింహారెడ్డి, రామలింగారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎండి కాజా మియా, శుక్లవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మచ్చేందర్, తట్టు నారాయణ, విజయ్‌కుమార్, వెంకటేశం, తంజీం, లబ్ధిదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోహిద్ పటేల్

## చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎంఐఎం తాలూకా అధ్యక్షుడు మోహిద్ పటేల్

**నారాయణఖేడ్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** పట్టణంలో చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తానని ఎంఐఎం తాలుకా అధ్యక్షులు మోహిద్ పటేల్ హామీ ఇచ్చారు. గురువారం పట్టణంలోని ఎంఐఎం కార్యాలయంలో సమస్యలను మోహిద్ పటేల్ దృష్టికి వ్యాపారులు తీసుకెళ్లారు. నారాయణఖేడ్‌లో పండ్ల మార్కెట్ లేక పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ సందర్భంగా మోహిద్‌పటేల్ మాట్లాడుతూ పండ్ల వ్యాపారుల సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ పండ్ల వ్యాపారుల యూనియన్ సభ్యులు ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక...**

నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా పండ్ల వ్యాపారుల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పండ్ల వ్యాపారుల నూతన కార్యవర్గాన్ని వ్యాపారులు ఎన్నుకున్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన స్థానిక కార్యాలయంలో అధ్యక్ష, కార్యదర్శుల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 4 నుంచి మహిళలకు మగ్గం పనిలో ఉచిత శిక్షణ

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సంగారెడ్డిలోని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4వ తారీఖు నుచి మహిళలకు మగ్గం పనిలో ఉచితంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన మహిళలు (18 నుంచి 45 ఏండ్ల లోపు వారు) ఉచిత శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచిత వసతి, ఉచిత మగ్గం వర్క్ టూల్ కిట్‌లు ఇస్తామన్నారు. శిక్షణ పొంద గోరే మహిళలు రేషన్ కార్డు, ఆదార్ కార్డు, 10వ తరగతి మెమో జిరాక్సు పత్రాలు, 4 ఫోటోలు బ్యాంక్ ఖాతా వివరాలు అందచేయాలన్నారు. సెప్టెంబర్ 3వ తారీఖులోగా మహిళలు తమ ధరఖాస్తులను అందచేయాలని రాజేంద్ర ప్రసాద్ సూచించారు.

### ఆదాయపు పన్నుపై అవగాహన

**రామచంద్రాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** జ్ఞాన సాధికారతకు ప్రభుత్వ చొరవను పరిగణలోకి తీసుకుంటూ ఆదాయపు పన్ను టిడిఎస్ కమిషనర్ కార్యాలయంలో ఆదాయపు పన్ను చట్టం 1961 నిబంధనలపై ప్రాజెక్టు ఇంజనీరింగ్, సిస్టమ్స్ విభాగం భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ హైదరాబాద్‌లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ యూనిట్‌లో 3వేల మందికి పైగా ఉద్యోగులు, 5వేల కంటే అధికంగా విక్రేతలు, సబ్ వెండర్లు ఉన్నారు. బిహెచ్‌ఈఎల్ 2022-23 ఆర్థిక సంవత్సరానికి 22.921 కోట్ల టర్నోవర్ కలిగిన మహారత్న ప్రభుత్వ రంగ సంస్థ. భారత దేశంలో సాంప్రదాయక వనరుల నుంచి ఉత్పత్తి చేయబడిన మొత్తం శక్తిలో 50 శాతం కంటే అధికంగా బీహెచ్‌ఈఎల్ ద్వార తయారు చేయబడ్డాయ. హైదరాబాద్ యూనిట్‌లో ఫైనాన్స్, పర్చేజ్, కాంట్రాక్ట్స్ మేనేజ్‌మెంట్, సబ్ కాంట్రాక్టింగ్ డిపార్ట్‌మెంట్‌తో పాటు వెండర్లు, సబ్ కాంట్రాక్టర్లు అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఆదాయపు పన్ను అధికారులు పన్నుల యొక్క ముఖ్యమైన నిబంధనల గురించి ప్రెజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారి ప్రశ్నలకు అధికారులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఆదాయపు పన్ను శాఖ కమీషనర్ కొక్కిలిగడ్డ జగ్జీవన్‌రావు, వై శ్రీనివాస్‌రావు, కెబిబి రాజు, హెడ్ మాలతి, పివి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మాసాయిపేటలో విజయవంతమైన వృద్ధాప్య వైద్య శిబిరం

**వెల్దుర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలో గురువారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరంలో డాక్టర్ పి.శ్రీదేవి, కె.శ్రీనివాస్, బి.అనిల్‌కుమార్, ఫార్మాసిస్ట్ మజర్ అలీ, ఇతర సిబ్బంది పాల్గొని రోగులను పరిశీలించారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరానికి వచ్చిన వృద్ధులకు ఆరోగ్య పరిరక్షణ అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వృద్ధుల్లో వ్యాధిని గుర్తించడం, నివారించం, చికిత్సలు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని అందించడం దీని లక్ష్యమని అన్నారు. రక్తపోటు, మధుమేహం, మోకాళ్ల నొప్పులు తదితర సమస్యలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**కంగ్టి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. గురువారం కంగ్టిలోని బస్వ ఫంక్షన్ హాల్లో 61 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌పాలనలో రూ.500లకే గ్యాస్ సిలిండరు, 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు,మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం, రైతులకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రుణమాఫీలో బ్యాంక్ వద్ద బ్రోకర్ల ప్రమేయం ఏమి ఉండదని పైరవీలు చేయవద్దని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. రుణమాఫీ విషయంలో బ్యాంకుల్లో దళారుల ప్రమేయం ఉన్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుసాగర్, డిప్యూటీ తహశీల్దార్ జుబేర్ అహ్మద్, ఎంపీవో సుభాష్, మాగీ షుగర్ ఫ్యాక్టరీ సీడీసీ చైర్మన్ షాదుల్‌సాబ్, పీఏసీఎస్ చైర్మన్ మారుతిరెడ్డి, సిద్దేశ్వ ఆలయ చైర్మన్ దారం వెంకన్న, మాజీ ఎంపీపీ నాగన్న, మాధవరావు, పాటిల్, మాజీ జడ్పీటీసీ రాథోడ్ సర్దార్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్, మాజీ సర్పంచ్ నాగనాథ్ మాస్టర్, కంగ్టి గ్రామ అధ్యక్షులు చందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డేవిడ్, ఆయా గ్రామాలమాజీ సర్పంచ్‌లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణలక్ష్మి చెక్కులు అందచేసిన ఎంపి, ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 119 మంది లబ్ధిదారులకు గురువారం ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందచేశారు. జహీరాబాద్ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు చెక్కులు అందచేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటి ఆగస్టు 29 ,ప్రభాతవార్త:

### కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**హత్నూర, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హత్నూర మండలంలోని వివిద గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులులకు స్థానికశాసన సభ్యురాలు వి.సునితాలక్ష్మారెడ్డి గురువారం చెక్కులను పంపిణి చేశారు. హత్నూరలోని రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కళ్యాణలక్ష్మి, సిఎంఆర్‌ఎఫ్ చెక్కలను లబ్ధిదారులకు పంపిణి చేశారు.కార్యక్రమంలో హత్నూర మండల స్పెషల్ ఆఫీసర్ స్వప్న,తహసిల్దార్ పర్వీన్‌షేఖ్,ఎంపిడి శంకరయ్య, డిప్యూటి తహసిల్దార్ దావుద్ అహ్మద్ ,బిఆర్ఎస్ నాయకులు దేవెందర్‌రెడ్డి. వి.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్లు కూలిస్తే సహించేదిలేదు : సిపిఐ

**సంగారెడ్డి మున్సిపాలిటి, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పేదల ఇళ్ల జోలికి వస్తే సహించేది లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహబూబ్‌ఖాన్ హెచ్చరించారు. సంగారెడ్డి మున్సిపాలిటిలోని 29వార్డు మార్క్స్‌నగర్‌లో అధికారులు,ఇండ్లకు మార్కింగ్ పెట్టిన ఇండ్లను ఆయన సిపిఐ నాయకులతో కలిసి గురువారం సందర్శించారు.30సంవత్సరాలుగ నివాసం ఉంటున్న వారిని బెదిరింపులకు గురుచేయడం సమంజసం కాదని హితవు పలికారు. ఇదేవిషయంపై అక్టోబరు2న,జిల్లా కలెక్టరేట్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎఫ్‌టిఎల్‌లో నిర్మాణాలు చేసిన పెద్దల ఇండ్లను, అక్రమంగా వెసిన వెంచర్లను తొలిగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వజీర్‌బేగ్, కాశీనాథ్, అనురాధ, గౌసొద్దిన్, శంకరయ్య, గౌస్‌బాబ, శంషొద్దిన్, విజయ్, కరుణాకర్ పాల్గొన్నారు.



మార్క్స్ నగర్‌లోని ఇండ్లను పరిశీలిస్తున్న నాయకులు

# మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**సిర్గాపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. జాతీయ క్రీడల దినోత్సవం, లబ్ధిదారులకు చెక్కుల పంపిణి,కొత్త బస్సు ప్రారంభం తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల వందల సమర్పణ స్వీకరించారు. విద్యార్థులకు క్రీడలతో కలగే ప్రయోజనాలపై ఎమ్మెల్యే వివరించారు. హాకీ క్రీడా మాంత్రికులు ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. నియోజకవర్గంలోని 50 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని ఇప్పిస్తామని, సిర్గాపూర్ ఉన్నత పాఠశాల, నల్లవాగు గురుకుల పాఠశాలలో వాలీబాల్ కిట్లు, క్యారం బోర్డులు, చెస్ బోర్డులు సొంత నిధులతో ఇస్తామని విద్యార్థుల హర్షద్వానాల మధ్య ఎమ్మెల్యే ప్రకటించారు.

**అంతర్గాంకు బస్సు సౌకర్యం ప్రారంభం...**

మండల పరిధిలోని అంతర్గాం గ్రామానికి నూతనంగా కొత్త బస్సును సౌకర్యాన్ని ఎమ్మెల్యే సంజీవ రెడ్డి ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగా చేసిన హామిలో భాగంగా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేను గ్రామస్థులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి బస్సులో టికెట్ తీసుకుని కొంత దూరం ప్రయాణించారు.



సిర్గాపూర్‌లో క్రీడా దినోత్సవంలో క్రీడాకారులకు బహుమతుల అందచేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...**

సిర్గాపూర్‌లో రైతువేదికలో గురువారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తోందని, ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామిని అమలు చేస్తోందని, కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఆయా శాఖల అధికారులు, ఆర్టీసి డిపో అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కంగ్టి హైస్కూల్‌లో క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి

## విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి:ఎమ్మెల్యే

**కంగ్టి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి అన్నారు. గురువారం కంగ్టిలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో వాలీబాల్, కోకో, కబడ్డీ క్రీడా పోటీలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆటలో రాణించాలని క్రీడాల వల్ల మానసిక ఉల్లాసం జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. మారుమూల ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో పాల్గొని మన కంగ్టి మండలాన్ని గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు.కాగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి కంగ్టి హైస్కూల్ విద్యార్థులతో వాలీబాల్ అడుతూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి ష్ణుసాగర్, ఎంఈఓ శంకర్, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, కిఫాయత్ అలీ, యశ్వంత్, గ్రామస్థులు, విద్యారిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### చిరు ధాన్యాల పంటల సాగుతో రైతులకు లాభం

**టేక్మాల్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** చిరు ధాన్యాల పంటల సాగుతో రైతులకు లాభం చేకూరుతుందని మిల్లెట్ మ్యాన్ ఆఫ్‌ది తెలంగాణ వీరిశెట్టి అన్నారు. గురువారం టేక్మాల్ మండల పరిధిలోని పల్వంచ, బోడ్మట్‌పల్లి గ్రామాల్లో సాగు చేస్తున్న చిరుధాన్యాలైన కొర్ర పంట రైతులయ సమక్ష్యంలో పరిశీలన చేసి పలు సూచనలతో అవగాహన కల్పించారు. గ్రామాల్లోని రైతులు అధిక లాభలు, దిగుబడులు పొందలంటే కొర్రలు, సజ్జలు, రాగులు సాగు చేసి దిగుబడి పొందలన్నారు. చిరుధాన్యాల సాగుకు అవసరమయ్యే విత్తనాలు రైతు సంఘ ద్వారా ఉచితంగా అందిస్తామన్నారు. ఇందులో యఫ్‌పిఓ సీఈఓ వెంకటేశం, డెరెక్టర్లు పెంటయ్య, బీరప్ప, సుభాష్, సత్యయ్య, దత్తు,కృష్ణలతో పాటు తదితరులున్నారు.

### వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్త

**చౌటకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రైతు శుభాష్ రెడ్డి వరి చిరుసంచుల పంటను సాగు చేసుకుంటున్న పొలాన్ని గురువారం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత పరిశీలించారు. చిరు సంచులు జగిత్యాల-28639 వరంగల్-1537 రకం వరి చిరు సంచుల పంటలను సాగు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త సరిత మాట్లాడుతూ జగిత్యాల-28639 దొడ్డురకంగా ఉంటుందని, 120 రోజుల కాల పరిమితిలో 32 నుంచి 34 క్వింటాళ్ల పంట దిగుబడి వస్తుందన్నారు. వరంగల్-1537 రకం దొడ్డురకం కలిగి ఉంటుందని, 125 రోజుల కాల పరిమితిలో 28 నుంచి 32 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. వరంగల్ రకం అగ్గితెగులు, ఆకుపండు తెగులు తట్టుకునే రకంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

### తెగులు నివారిద్దాం..అధిక దిగుబడి పొందుదాం

#### -శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ, సరిత

**చౌటకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పంటలదిగుబడికి తెగుల నివారణ ప్రధానమని, తెగుళ్లను నివారిస్తే అధిక దిగుబడి పొందడం తథ్యమని ఏరువాక కేంద్రం సమన్వయకర్త కె రాహుల్ విశ్వకర్మ, శస్త్రవేత్త కె సరితలు అన్నారు. గురువారం మండల పరిధిలోని సరాఫ్‌పల్లిలో రైతు కరణం హనుమంతరావు సాగు చేసుకుంటున్న పంటల క్షేత్ర సందర్శన చేశారు. ఈసంర్బంగా రాహుల్‌విశ్వకర్మ, సరితలు మాట్లాడుతూ ఉద్యానవన విభాగం ద్వార ఆయిల్ ఫాం తోటలు రైతులకు విస్తరింప చేయడం జరిగిందని, తొలి మొదటి ఏడాది మొక్కల్ని కాపాడుకోవడం చాలా అవసరమని, ప్రధానంగా కొమ్ముపుగు వ్యాప్తి చెంది పంటని నష్టపరుస్తోందని పేర్కొన్నారు. తెల్లని అండాకారము గల గ్రుడ్లు 2 నుంచి 6 అంగుళాలు లోతులో తేమగల ప్రాంతాలలో పడిపోయిన చెట్ల మొదళ్లలో పెట్టి సంతానాన్ని ఉత్పత్తి చేసుకుని పెద్ద పురుగులు మొక్క మొవ్వ ప్రాంతంలో వ్యాపించి చెట్లను నాశనం చేస్తాయని పేర్కొన్నారు. పురుగు నివారణకు కొమ్ము పురుగును ఆకర్షించే రైనోల్యూర్ అను ఫెరమోన్ ఎరలు బక్కెట్లో పెట్టి అయిదు ఎకరముల తోటకు ఒకటి చొప్పున పెట్టి ఆకర్షితమైన తల్లి పురుగులను నాశం చేయాలని, వేప పిండి చెట్ట మొదళ్లలో చెట్టుకు100 గ్రామాలతో పాటు 150 గ్రామాల ఇసుకలో కలిపి చల్లాలన్నారు.తోట పరిసర ప్రాంతాలు పడిపోయిన చెటట్లు తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు, వైపి-1 శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

### సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేసిన నగేష్ శెట్కార్

**మనూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండలంలోని రాణాపూర్ గ్రామానికి చెందిన భాగయ్య ఆనారోగ్యానికి గురవడంతో కార్పోరేట్ చికిత్స అందుకునేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్ రూ. 18వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును గురువారం అందచేశారు. ఈ సందర్భంగా నగేష్‌శెట్కార్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీని 5 లక్షల నుంచి 10లక్షలకు పెంచిందని గుర్తు చేశారు. సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందుకున్న భాగయ్య నగేష్‌శెట్కార్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పాటిల్, నాయకులు విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మనూర్‌లో బిజెపి సభ్యత్వ నమోదు

### -పార్టీ మండల అధ్యక్షుడు కరణం ఈశ్వరప్ప

మనూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త: ఈ నెల 30వ తారీఖున భారతీయ జనతా పార్టీ అధినాయత్వం సూచనల మేరకు మండల కేంద్రమైన మనూర్‌లోని పెట్రోల్ బంక్ పక్కన దోపూర్ చౌరస్తాలో ఉదయం 11 గంటలకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు కరణం ఈశ్వరప్ప తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం హాజరవుతున్నట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగాని మండలంలోని ఆయ గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, బూత్ కమిటి అధ్యక్షులు, ఆయా మోర్చాల అధ్యక్షులు హాజరుకావాలని కరణం ఈశ్వరప్ప సూచించారు.

### నల్లవాగు గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**సిర్గాపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లవాగు గురుకుల కళాశాలలో ఎంపిసి, బైపిసి గ్రూపులలో స్పాట్ అడ్మిషన్‌లను ఈ నెల 30వ తారీఖున ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య తెలిపారు. అడ్మిషన్లు పొందగోరే విద్యార్థులు ఒర్జినల్ సర్టిఫికెట్స్‌లతో కళాశాలకు చేరుకుని స్పాట్ అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తిరుమపతయ్య విద్యార్థులకు సూచించారు.

### రుణమాఫీ కాని రైతు కుటుంబాల సర్వే షురూ

**ఝరాసంగం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామంలో అర్హత ఉండి 2 లక్షల లోపు రుణమాఫీ కాని రైతుల వివరాలను మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఏఈఓలు సేకరిస్తున్నారు. రైతుల నుంచి పూర్తి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి రుణమాఫీ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. మండలంలో 531 మంది రైతుల కుటుంబాల వివరాలను నిర్ధారణ చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ భారతి, రైతులు పాల్గొన్నారు.



రుణమాఫీ కాని రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న వ్యవసాయ అధికారులు